పుష్కరాలకు నిధులు కేటాయిస్తాం

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

విలేకరులతో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

మక్తల్, డిసెంబర్ 15 : కృష్ణా పుష్కరాలు త్వరలోనే రానున్నాయని, నియోజకవర్గంలోని కృష్ణానదీ తీరం వెంట ఉన్న ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించే విధంగా ఆలోచన చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ధూప దీప నైవేద్యాలు అవసరమైన ఆలయాలను దేవాదాయ శాఖ తరపున పరిశీలించి నిధులు కేటాయిస్తామన్నారు. చాలా చోట్ల దేవాదాయ శాఖ భూములున్నాయని, వాటిని ఆయా ఆలయాలకు చెందేలా ఆదేశాలు జారీ చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ.. ఆలయాలా భివృద్ధికి రూ.14 నుంచి రూ.15 కోట్లు కేటాయించాలని మంత్రిని కోరారు. సమావేశంలో నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, నాయకులు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, గణేశ్‌కుమార్, రవికుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్‌గా పాలమూరు

- పాలమూరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 15: మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా మారబోతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది డిసెంబర్ 7న సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే మేము పాలకులం కాదు.. సేవకులం అన్న మాటను, ఎమ్మెల్యేగా మేము కొనసాగిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఆ మాటకు కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామిరెడ్డిగూడెంలో సాఫిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో నాయకులు, కార్యకర్తల సొంత డబ్బుతో కళాశాల మైదానాన్ని శుభ్రపరిచామని, గతంలో కూడా బీఈడీ కళాశాల ఆవరణలో శౌచాలయాలు నిర్మించినట్లు గుర్తు చేశారు. ఇకనుంచి ప్రతి ఆదివారం ప్రభుత్వ కార్యాలయాల్లో సేవా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా మారేందుకు మున్సిపల్, గ్రంథాలయ, ముడా చైర్మన్లు ప్రతివార్డులో ప్రజల సమస్యలు తెలుసుకొని మున్సిపల్ కార్పొరేషన్‌కు కావాల్సిన విధివిధానాలు తయారు చేసి సీఎం రేవంత్‌రెడ్డికి అందజేస్తామని వివరించారు. పాలమూర్ కార్పొరేషన్‌గా మారితే అదనపు నిధుల కోసం కేంద్రంలోని బీజేపీ నాయకులను కూడా సంప్రదిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, సిరా జ్యోతి, బెనహిల్, ఫయాజ్ పాల్గొన్నారు.

హెచ్‌సీఏ టోర్నీలో సత్తాచాటాలి

క్రీడాకారులతో హెచ్‌సీఏ సభ్యులు

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 15: హెచ్‌సీఏ టోర్నీలో ఉమ్మడి జిల్లా జట్టు మెరుగైన ప్రతిభ కనబరిచి సత్తా చాటలని ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే హెచ్‌సీఏ అండర్-14 నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జట్టు ఆదివారం తరలివెళ్లింది.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ క్రికెట్ మైదానంలో ఉమ్మడి జిల్లా జట్టును హెచ్‌సీఏ సభ్యులు అభినందించారు. రాజశేఖర్ మాట్లాడుతూ.. సోమవారం నుంచి హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే టోర్నీ, మొదటి రోజు సెయింట్‌మేరిస్ హైదరా బాద్ జట్టుతో పాలమూర్ ఉమ్మడి జిల్లా జట్టు తలబడుతుందని తెలిపారు. గతం మాదిరిగానే ఉమ్మడి జిల్లా జట్టు విజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎండీసీఏ ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్, కోచ్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన బకాయిలు

- ఎంజేపీ గురుకుల పాఠశాలలకు ఆర్నెళ్లుగా చెల్లించని అద్దెలు
- అవస్థలు పడుతున్న భవనాల యాజమాన్యం
- చోద్యం చూస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం
- వెంటనే అద్దెలు చెల్లించాలని డిమాండ్

హన్వాడ, డిసెంబర్ 15: జిల్లా వ్యాప్తంగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 40శాతం పెంచామని గురుకులాల్లో సంబురాలు చేసుకుంటున్నారు. కానీ మా అద్దె డబ్బులు చెల్లించాలని పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30 మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాలు ఉన్నాయి. వీటిలో 7గురుకుల పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు కలిగి ఉన్నాయి. మిగతా 23గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక ఆయా మండలాల్లో అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. ఇప్పటికే కొన్ని మండలాల్లో ప్రభుత్వం అద్దె చెల్లించకుండా తొలి పాఠశాలలకు తాళాలు చేసిన ఘటనలు చూస్తున్నాం. కానీ ఇప్పటికీ 7నెలలకు పైగా కావస్తున్నా గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం అద్దె చెల్లించక పోవడంతో ఆయా భవనాల యాజమాన్యం నానా ఇబ్బందులకు గురవుతున్నారు. రూ.లక్షలు వెచ్చించి భవనాలు నిర్మిస్తే వాటికి ప్రభుత్వం ప్రతినెలా లేకుంటే రెండు నెలలకు ఒక్కసారి అద్దె చెల్లిస్తే మాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని.. నెలల తరబడి బకాయి ఉంటే అప్పులు తెచ్చి భవనాలు నిర్మించుకున్న బ్యాంకు లోన్లు, ఇతర వడ్డీ వ్యాపారులకు డబ్బులు ఎలా చెల్లించాలని యజమానులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో నెలలేక రెండు నెలలకు ఒక్కసారి అద్దె చెల్లించేదని.. ఇప్పుడు నెలల తరబడి చెల్లించకుంటే భవనాలు అద్దెకు ఎలా ఇవ్వాలని భవనాల యాజమాన్యం వాపోతున్నది. ఇప్పుటికైనా ప్రభుత్వం అద్దె చెల్లించాలని కోరుతున్నారు.

ఆరునెలల అద్దె ఇవ్వాలి

రూ.లక్షలు పెట్టి భవనం నిర్మిస్తే ఆరు నెలల నుంచి ప్రభుత్వం అద్దె డబ్బులు చెల్లించకుంటే బ్యాంకు లోన్లు ఎలా చెల్లించాలి. గతంలో రెండు నెలలకు ఒకసారి వచ్చేది. ఇప్పుడు ఏడు నెలలు కావస్తున్నా అద్దె చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి అద్దెకు ఇస్తే ఇప్పుడు డబ్బులు రాకుంటే ఎలా. ప్రభుత్వం వెంటనే అద్దె బకాయి చెల్లించాలి.

– వెంకటయ్య, గురుకుల పాఠశాల భవన యజమాని, హన్వాడ

అద్దె భవనంలో కొనసాగుతున్న హన్వాడ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల

పాతపనులకు శంకుస్థాపనలు విడ్డూరం

- మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్
- భూత్పూర్ మండలానికి ఒక్క పని మంజూరు చేయని ఎమ్మెల్యే

భూత్పూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, డిసెంబర్ 15: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరైన పాత పనులకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కొత్తగా శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందని మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ చైర్మన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శనివారం మండలంలోని హస్నాపుల్‌లో కొత్తగా బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రోడ్డు మంజూరు గతంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ.3.50కోట్లు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించి ప్రొసీడింగ్‌ను చూపిస్తూ మాట్లాడారు. జీవో 371, పంచాయతీరాజ్ ద్వారా మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే గెలిచి ఏడాది పూర్తయింది. ఇంతవరకు భూత్పూర్ మండలానికి సంబంధించి ఒక్క అభివృద్ధి పనిని మంజూరు చేయించలేదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన పనులకు టెంకాయలు కొట్టడం సమంజసం కాదని తీవ్రంగా విమర్శించారు. అనంతరం సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలలను ఉద్ధరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో ఈ పథకం కింద పనులు చేసిన మహిళా సంఘాల సభ్యులు డబ్బులు మంజూరుకాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైతే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో పెట్టకుండా ఎక్కడో మారుమూల గ్రామమైన దమగ్నాపుల్‌లో పెట్టడం దారుణమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా పనులు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గడ్డం రాములు, మండల బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మణెమోని సత్యనారాయణ, మురళీధర్ గౌడ్, అశోక్, రామునాయక్, సురేశ్, నర్సింహ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు పరుగు పందెం పోటీలకు ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 15: జిల్లా కేంద్రంలోని బాయ్స్ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 17వ తేదీ మంగళవారం ఉదయం 9గంటలకు 16, 18, 20 ఏండ్లలోపు బాల, బాలికలకు, మహిళ, పురుషులకు పరుగు పందెం పోటీలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు అథ్లెంటిక్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ఈనెల 22వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఈ ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 16ఏండ్లలోపు బాల, బాలికలకు 2 కిలోమీటర్లు, 18ఏండ్లలోపు బాలికలకు 4 కిలో మీటర్లు, బాలురకు 6 కిలోమీటర్లు, 20 ఏండ్లలోపు బాలికలకు 6 కిలోమీటర్లు, బాలురకు 8 కిలోమీటర్లకు పరుగు పందెం పోటీలు ఉంటాయని, అలాగే మహిళా, పురుషులకు 10పది కిలో మీటర్ల పరుగు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన క్రీడాకారులు పదో తరగతి మెమోతో కార్యనిర్వహక కార్యదర్శి శ్రీనివాసులుకు రిపోర్ట్ చేయాలని సూచించారు. వివరాలకు 9492177535 సంప్రదించాలని కోరారు.

ఆర్ఎన్ఆర్ @రూ.2,747

- నవాబ్‌పేట మార్కెట్ యార్డుకు 37,565 బస్తాల ధాన్యం

నవాబ్‌పేట, డిసెంబర్ 15: నవాబ్‌పేట మార్కెట్ యార్డుకు ఆదివారం ఆర్ఎన్ఆర్ ధాన్యం భారీగా వచ్చింది. మండల కేంద్రంలో సంత ఉండడంతో రైతులు పెద్ద ఎత్తున సన్నరకం ధాన్యాన్ని తీసుకొచ్చారు. ఆదివారం ఒక్కరోజే 37,565 బస్తాల ధాన్యం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. ఆర్ఎన్ఆర్ ధాన్యానికి గరిష్ఠంగా రూ.2,747 ధర లభించగా.. కనిష్ఠంగా 2,090 ధర లభించినట్లు వివరించారు. హంస రకం ధాన్యానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.2,281 ధర లభించినట్లు తెలిపారు. మొక్కజొన్న ధాన్యానికి రూ.2,418 ధర పలికినట్లు పేర్కొన్నారు.

రూ.2లక్షల విరాళం

నవాబ్‌పేట, డిసెంబర్ 15: మండలంలోని యన్మన్‌గండ్ల పంచాయతీ మదిర తూక్యతండాలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి రూ.2లక్షల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాంచందర్‌నాయక్, నాయకులు శేఖర్‌రెడ్డి, లక్ష్మయ్య, సంతోష్‌నాయక్, శ్రీనునాయక్, రాంనాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

నెట్‌బాల్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

ధన్వాడ, డిసెంబర్ 15 : ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నెల్లికుదురులో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో మహబూబ్‌నగర్ జిల్లా తరపున పాల్గొన్న కొండాపూర్ గిరిజన గురుకులం విద్యార్థులు శ్రీను, గోపి, కిషన్, గణేశ్, శివకుమార్, సత్తి, నవీన్ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ రాజారాం, పీడీ రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. వీరిని ఆదివారం ప్రిన్సిపాల్ తోపాటు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్యనాయక్, పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్దార్‌వల్లభాయ్ పటేల్‌కు ఘననివాళి

జడ్చర్లలో పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ పుష్పలత

జడ్చర్ల, డిసెంబర్ 15: దేశ ఉక్కు మనిషిగా పేరుగాంచిన భారత మాజీ ఉపప్రధాని, దివంగత సర్దార్‌వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలను ఆదివారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని సర్దార్‌వల్లభాయ్‌పటేల్ నగర్‌లోని విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ పుష్పలత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, అనిల్, మిట్టు, నర్సింహులు, యశ్వంత్, వినయ్, భార్గవ్, శ్రీధర్, అగర్వాల్, తరుణ్ ఉన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

జడ్చర్లలోని విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

జడ్చర్ల, డిసెంబర్ 15: అమరజీవి పొట్టి శ్రీ రాములు 72వ వర్ధంతి ఆదివారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జడ్చర్లలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమర యోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

రాబోయే ఎన్నికల్లో బీసీల సత్తా చాటుదాం

- బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 15: రాష్ట్రంలో రాబోయేఎన్నికల్లో బీసీలందరూ ఐకమత్యంతో ఉండి బీసీ అభ్యర్థులను గెలిపించుకుని తమ సత్తా చాటుదామని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఆదివారం కౌకుంట్ల మండల కేంద్రంలో బీసీ కులాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.., భవిష్యత్‌లో స్థానిక సంస్థల తోపాటు, ఎంఎల్ఏ, ఎంపీ ఎన్నికల్లో కీలకం కావాలని, విద్యార్థులను నిరుద్యోగులుగా మారుస్తున్న ఈడబ్ల్యూఎస్, జీవో29ను రద్దు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రద్దు చేసే వరకు పోరాడుదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-2

- మొదటి రోజు 50.42శాతం హాజరు
- నిమిషం నిబంధనతో పరీక్షకు దూరమైన అభ్యర్థులు
- పర్యవేక్షించిన డీఐజీ చౌహాన్, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 15: టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 20,584 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 54 పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్స్‌గా నిర్వహించారు. ఉదయం నిర్వహించిన మొదటి సెషన్‌లో పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు 20,584 మంది అభ్యర్థులకుగానూ 10,380 మంది పరీక్ష రాశారు. 50.42శాతం హాజరు నమోదైంది. మధ్యాహ్నం నిర్వహించిన పేపర్-2 హిస్టరీ, పొలిటీ అండ్ సొసైటీ పరీక్షకు 10,314 మంది రాశారు. 50.10శాతం హాజరు నమోదైంది.

మహబూబ్‌నగర్‌లో హాల్ టికెట్ నెంబర్ చూసుకుంటున్న అభ్యర్థులు

కేంద్రాలు తనిఖీ చేసిన డీఐజీ, కలెక్టర్, ఎస్పీ

జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయి, ఎస్పీ జానకి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల, దేవరకద్ర సమీపంలోని ఇంజినీరింగ్ కళాశాలతో పాటు పలు ప్రైవేటు జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్విజిలేటర్లు, అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, ధర్మాపుర్ సమీపంలోని జేపీఎన్‌సీఈ కళాశాల వద్ద డీఐజీ, ఎస్పీ బందోబస్తు, పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.

పోలీసుల మానవత్వం

డీఐజీ చౌహాన్, ఎస్పీ జానకి జేపీఎన్‌సీఈ వద్ద బందోబస్తు పరిశీలిస్తుండగా.. ఓ నిండు గర్భిణీ పరీక్ష రాసేందుకు రావడం.. సమయం మించి పోతుండడంతో కేంద్రం ప్రధాన ముఖద్వారం నుంచి ఆమెను కారులో పరీక్ష హాల్ సమీపంలోకి తీసుకెళ్లి వదిలిపెట్టారు. అలాగే మహబూబ్‌నగర్ బస్టాండ్ నుంచి బైక్‌పై పలువురు అభ్యర్థులను ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల వద దింపి మానవతను చాటుకున్నారు.

అభ్యర్థులకు తప్పని తిప్పలు

జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాల ప్రధాన ముఖద్వారం నుంచి కేంద్రంలోకి వెళ్లే దారి ఎగుడుదిగుడుగా ఉండడంతో దివ్యాంగులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాలా కేంద్రాల్లో అభ్యర్థుల తల్లిదండ్రులు, చంటిబిడ్డలతో వచ్చిన వారికి ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడంతో రహదారులు, వాహనాల నీడన, చెట్లకింద కూర్చోవాల్సి వచ్చింది. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎనుగొండ చైతన్య స్కూల్ వద్ద నిమిషం నిబంధనతో ఏడుగురు, క్రిస్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ వద్ద ఆరుగురు అభ్యర్థులు పరీక్ష రాయకుండానే వెనుదిరిగారు. ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఒక అభ్యర్థిని ఆలస్యంగా వచ్చి అధికారులను వేడుకున్నా.. అవకాశం కల్పించకపోవడంతో చేసేదేమీ లేక.. ఏడుస్తూ కేంద్రం నుంచి వెళ్లిపోవడం కన్పించింది.

పేట జిల్లాలో 51 శాతం హాజరు

నారాయణ పేట, డిసెంబర్ 15 : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన గ్రూప్ -2 పరీక్షకు 51శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం పరీక్షకు మొత్తం అభ్యర్థులు – 3,994 మందికి గానూ 2,052 మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు మొత్తం 3,994అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 2046 మంది హాజరయ్యారు. పలు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పరిశీలించారు. పట్టణంలోని బ్రిలియంట్, సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న గ్రూపు -2 పరీక్షా సరళిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయా కేంద్రాల్లో ఆదివారం నాటి పరీక్షకు ఎంత మంది అభ్యర్థులు హాజరయ్యారు?.. ఎంత మంది గైర్హాజర్యారని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. అయితే శిశు మందిర్ పాఠశాల కేంద్రంలో ఓ అంధత్వ అభ్యర్థి సహాయకురాలి సహాయంతో పరీక్ష రాస్తుండడాన్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఆదివారం గ్రూప్ -2 రాత పరీక్షలు మొదటి రోజుకు సంబంధించి నారాయణపేట జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను, బందోబస్తు ఏర్పాట్లను, పరీక్ష సరళిని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ద్వారక హై స్కూల్ పరీక్షా కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలను స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ వెల్లడించారు.

జేపీఎన్‌సీఈ వద్ద అభ్యర్థి వివరాలు పరిశీలిస్తున్న డీఐజీ చౌహాన్, ఎస్పీ జానకి

బాలుర జూనియర్ కళాశాలలో వివరాలు సేకరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

సహాయకురాలితో పరీక్ష రాస్తున్న అంధత్వ అభ్యర్థిని పరిశీలిస్తున్న పేట కలెక్టర్

పేట జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.167 of 2024
Between :
SHIRIRAM CHITS (P) LTD.
BR. Mahabubnagar ... **Disputant**
And
B.Annapurna and others ... **Opponents**
NOTICE
To
1. B. Annapurna D/o B.Jangaiah, Aged:39 years, Occ: MPHAF (II ANMS), O/o Primary Health Centre, Balanagar Village and Mandal, Mahabubnagar Dist., R/o H.No.1-87, Bodajanampet Village, Balanagar Mandal, Mahabubnagar Dist.
3. K. Molgulappa S/o K. Buggappa, Aged: 48 years, Occ: Additional programming Officer, O/o Mandal Praja Parishat (MPP), Maddur Village and Mandal, Narayanept Dist., H.No.2-6-57/D/1, Singar base Narayanpet town and Dist.,
...**Opponents 1 to 4**
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabub nagar on **28-12-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415